# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 24.06.2025 | 24 క్యారెట్లు 1,00.750 | కిలో వెండి 1,20,000 | 26 °C | సంపుటి:3 | సంచిక:177

www.vishalabharati.com




## ఇరాన్ ప్రతీకార దాడులు..

2







## రాష్ట్ర ప్రజలకు మరో శుభవార్త

- తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పింది
- రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- గ్రామాల్లో సుపరిపాలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు
- ప్రతి మండలానికి రెండు గ్రామ పంచాయతీ భవనాలు

2

## కాంగ్రెస్‌లో 'కొండా' వివాదం

కొండాకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతల సంచలన నిర్ణయం



**కొండా పైన కాంగ్రెస్ నేతలు హైకమాండ్‌కు అల్టిమేటం జారీ**

- పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఢిల్లీకి ఫిర్యాదు
- వేదికల ఆధారంగా చర్యలు తీసుకుంటామని మీనాక్షీ నటరాజన్ హామీ
- వరంగల్ కాంగ్రెస్‌లో అనూహ్య పరిణామాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్‌లో కొండా వివాదం ముదురుతోంది. కొండా పైన జిల్లాలోని కాంగ్రెస్ నేతలు హైకమాండ్ కు అల్టిమేటం జారీ చేసారు. తాము కావాలో.. కొండా కావాలో తేల్చి చెప్పాలని డిమాండ్ చేసారు. పార్టీలో జరుగుతున్న పరిణామాల పై ఢిల్లీకి ఫిర్యాదు చేసారు. పార్టీ అధినాయకత్వానికి తాజా పరిణామా ల పైన ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. నివేదికల ఆధారంగా చర్యలు తీసుకుంటామని మీనాక్షీ నటరాజన్ హామీ ఇచ్చారు. చర్యలు లేకుంటే సంచలన నిర్ణయం దిశగా పార్టీ నేతలు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. వరంగల్ కాంగ్రెస్‌లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కొండా మురళీ వ్యాఖ్యల తో ఒక్క సారిగా పరిస్థితి మారిపోయింది. కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. కాంగ్రెస్ లోని సీనియర్లు కొండాకు వ్యతిరేకంగా ఢిల్లీ నుంచి హైదరాబాద్ వరకు ఫిర్యాదులు చేస్తున్నారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ కు తమ వైఖరి స్పష్టం చేసారు. తమను అమానించేలా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కాంగ్రెస్ పార్టీకి కొండా దంపతులు కావాలో లేక తాము కావాలో తేల్చి చెప్పాలని డిమాండ్ చేసారు. కొండా దంపతులు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఏకపక్షంగా తలదూరుస్తూ, అడ్డగోలుగా మాట్లాడుతూ వివాదాలు సృష్టిస్తున్నారని మీనాక్షి నటరాజన్కు ఫిర్యాదు చేశారు. వారితో సమస్యలు ఎదుర్కుంటున్నామని వాపోయారు.

పార్టీలో సీనియర్లు.. ఎమ్మెల్యేలపై లెక్క లేని విధంగా కొండా దంపతులు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న తీరును మీనాక్షీ నటరాజన్ కు వివరించారు. కాగా, తనకు అన్ని విషయాలు తెలుసంటూ మీనాక్షీ చెబుతూనే.. ఎవరూ మీడియా ముందుకు వచ్చి పార్టీ అంతర్గత సమస్యల పైన వ్యాఖ్యలు చేయవద్దని సూచించారు. విచారణకు పార్టీ క్రమశిక్షణ కమిటీని ఏర్పాటు చేస్తామని వారికి తెలిపారు. ఎమ్మెల్యేలతో సమావేశం అనంతరం పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవిని తన కార్యాలయానికి పిలిపించి మీనాక్షి చర్చించారు. వరంగల్ కాంగ్రెస్ నేతల మధ్య విభేదాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సూచించారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసేవారిని ఉపేక్షించ వద్దని స్పష్టం చేసారు. దీంతో, కొండా దంపతులు పైన చర్యలు ఉంటాయని పార్టీ నేతలు చెబుతున్నారు. చర్యలు లేకుంటే... తాము నేరుగా ఢిల్లీకి వెళ్లేందుకు.. సంచలన నిర్ణయానికి పార్టీ నేతలు సిద్ధం అవుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ నేతల సమాచారం.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

- ఫోన్ టాపింగ్ కేసు రోజుకో కొత్త కీలక మలుపు
- విచారణకు హాజరైన మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- జిఏడి ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు
- సుమారు 618 ఫోన్ నెంబర్లను ఫోన్ టాపింగ్
- ఇంటిలిజెన్స్ చీఫ్ అనిల్ కుమార్ లకు ప్రశ్నలతో కూడిన నోటీసులు జారీ

2

## రాష్ట్ర వ్యాప్తంగా విజయోత్సవ సభలు

- రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం
- పలు కీలక అంశాలపై మంత్రి మండలితో చర్చలు
- స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్లపై చర్చ
- స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదం
- రైతు భరోసా విజయోత్సవ సభలు నిర్వహించాలని నిర్ణయం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి మండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్లపై చర్చ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర

మిగతా 2లో





## స్థానిక సంస్థల ఎన్నికలపై తీర్పు రిజర్వ్

- స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ
- ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన న్యాయవాదులు
- గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ
- ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని నిలదీసిన న్యాయస్థానం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ జరిపింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వినిపించారు. ఎన్ని

మిగతా 2లో

## ఎంపీ రఘునందన్‌కు బెదిరింపు కాల్..!



- మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు బెదిరింపు కాల్ వచ్చింది
- పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు
- మావోయిస్టుల పేరుతో ఫోన్ చేసి చంపేస్తామంటూ హెచ్చరిక
- మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టుగా అగంతకుడు ఫోన్

3

## 77 వేల రేషన్ కార్డులు రద్దు!

- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులకు ప్రభుత్వం రేషన్ అందిస్తుంది
- రేషన్ కార్డుల ద్వారా పథకాలు రాష్ట్రంలో అమలు అవుతున్నాయి
- గత కొంతకాలంగా వేలాది మంది ప్రజలు రేషన్ తీసుకోవడం లేదు
- 6 నెలల పాటు రేషన్ తీసుకోని వారి కార్డులను రద్దు చేయాలని నిర్ణయం
- అధికారులు ఇప్పటికే సమాచారాన్ని సేకరించారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణ సర్కారు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులకు రేషన్ కార్డులు అందిస్తున్న సంగతి తెలిసిందే. రేషన్ కార్డుల ద్వారా చాలా పథకాలు రాష్ట్రంలో అమలు అవుతున్నాయి. కానీ గత కొంతకాలంగా వేలాది మంది ప్రజలు రేషన్ కార్డులు ఉన్నా.. వాటిని వినియోగించుకుని రేషన్ తీసుకోవడం లేదు. అలాంటి వారిపై రాష్ట్ర పౌరఫరాల శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వరుసగా 6 నెలల పాటు రేషన్ తీసుకోని వారి కార్డులను రద్దు చేసేందుకు పౌరసరఫరాల శాఖ నిర్ణయించింది. అన్ని మండలాల నుంచి అధికారులు ఇప్పటికే సమాచారాన్ని సేకరించారు. గత ఆరు నెలల్లో రేషన్ తీసుకోని వారి వివరాలను అధికార యంత్రాంగం పరిశీలించింది. ఇందులో ఒక్కసారి

మిగతా 2లో

## విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలి

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

3

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది

మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం
24.06.2025
హైదరాబాద్

2

epaper:vishalabharati.com
www.vishalabharati.com

GENERAL NEWS



# ఇరాన్ ప్రతీకార దాడులు...

## అమెరికా సైనిక స్థావరాలపైకి క్షిపణులు

**ఇంటర్నెట్ డెస్క్:** తమ అణు కేంద్రాలపై దాడులకు ప్రతీకారంగా అమెరికాకు సర్వశక్తులతో బదులిస్తామని ఇరాన్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా టెహ్రాన్ ప్రతీకార దాడులు చేపట్టింది. ఖతార్, ఇరాక్, కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా స్థావరాలపై దాడి చేసినట్లు ఇరాన్ ప్రభుత్వ టీవీ వెల్లడించింది. దోహాలోని యూఎస్ స్థావరంపై 6 మిస్సైళ్లను ప్రయోగించింది. ఈ దాడులను టెహ్రాన్ ధ్రువీకరించింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ఖతార్ వెల్లడించింది. ఇరాన్ ప్రతీకార దాడులు చేయడంపై అమెరికా డొనాల్డ్ ట్రంప్ 'సిచువేషన్ రూమ్'కు వెళ్లారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై ఆయన గమనిస్తున్నారు. శక్తివంతమైన మిస్సైళ్లను ప్రయోగించినట్లు ఇరాన్ ఆర్మీ దళాలు తెలిపాయి. ఇరాన్ దాడుల వేళ ఖతార్ తమ గగనతలాన్ని మూసివేసింది. ఇరాన్ దాడుల నేపథ్యంలో ఎయిరిండియా కీలక నిర్ణయం తీసుకుంది. పశ్చిమాసియా, ఉత్తర అమెరికాలోని పలు నగరాలు, యూరప్ దేశాలకు తక్షణ విమాన సర్వీసులు నిలిపివేస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. అంతకుముందు రెండు ఎయిరిండియా విమానాలను దారి మళ్లించారు. కువైట్‌కు బయలుదేరిన ఆకాశ విమానం AKJ571 దాడుల నేపథ్యంలో ముంబయికి తిరిగివచ్చింది.

**ఇరాన్ దాడులను తిప్పికొట్టాం.. ఖతార్**

మరోవైపు తమ దేశంపై ఇరాన్ ప్రయోగించిన మిసైళ్లను తిప్పికొట్టినట్లు ఖతార్ రక్షణ శాఖ ప్రకటించింది. అల్-ఉదీద్ ఎయిర్ బేస్‌పై క్షిపణి దాడిని అడ్డుకున్నట్లు పేర్కొంది. తమ దేశంలోని ఎయిర్‌బేస్‌లపై ఇరాన్ దాడి చేయడానికి ఆ దేశం ఖండించింది. ఇరాన్ దురాక్రమణకు బదులివ్వకుండా వదిలిపెట్టబోమని వెల్లడించింది. యుద్ధ ఉద్రిక్తతలను తగ్గించేందుకు సిద్ధమేనని ఇరాన్ సంకేతాలు ఇచ్చింది. యుద్ధం తాము ప్రారంభించలేదని ఇరాన్ అధ్యక్షుడు పెజిష్కియాన్ పోస్టు చేశారు. ప్రతీకార దాడికి ముందు పెజిష్కియాన్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

**ఖతార్‌కు సంఘీభావం తెలిపిన ఫ్రాన్స్ అధ్యక్షుడు**

ఇరాన్ దాడుల నేపథ్యంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ స్పందించారు. ఖతార్‌కు సంఘీభావం ప్రకటించారు. ఆ దేశంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని సూచించారు. ఈ గందరగోళ సమయంలో అన్ని పక్షాలు సంయమనం పాటించాలని, చర్చలు ప్రారంభించాలని పేర్కొన్నారు. అయితే ఖతార్‌లోని తమ మిలిటరీ స్థావరాలను ఇరాన్ క్షిపణులు తాకలేదని అమెరికా అధికారి ఒకరు వెల్లడించారు. ఇరాన్ దాడులతో ఖతార్‌లోని చమురు క్షేత్రాలకు ఎలాంటి ఆటంకం కలగలేదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. మరోవైపు అమెరికా దాడులకు ప్రతీకార దాడులు తప్పవని ఇరాన్ అధికారి ఒకరు వెల్లడించారు. దురాక్రమణదారుడిని శిక్షించిన తర్వాతే చర్చలు ప్రారంభిస్తామన్నారు. ఖతార్‌పై ఇరాన్ దాడిని సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది. పొరుగు దేశమైన ఖతార్‌పై టెహ్రాన్ దూకుడుగా వ్యవహరించిందని పేర్కొంది. ఇరాన్ అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘిస్తోందని ఆరోపించింది. దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలను ఇరాన్ దెబ్బతిస్తున్నట్లు తెలిపింది. అమెరికాపై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ సోమవారం సైతం హెచ్చరికలు జారీ చేసింది. యుద్ధం ప్రారంభించింది అగ్రరాజ్యమే అయినప్పటికీ.. ముగింపు పలికేది మాత్రం తామేనని పేర్కొంది. ఈ క్రమంలో త్వరలోనే పశ్చిమాసియాలోని తమ బలగాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ ప్రతీకార దాడులు చేపట్టే అవకాశం ఉందని అమెరికా వర్గాలు అంచనా వేశాయి. అయితే.. దౌత్యపరమైన పరిష్కారానికే తాము మొగ్గుచూపుతున్నట్లు చెప్పాయి. టెహ్రాన్ ప్రతీకార దాడులు చేస్తే.. మరింత విరుచుకుపడతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే హెచ్చరించారు. ఈ పరిణామాల నడుమే ప్రతీకార దాడులు చోటుచేసుకోవడం గమనార్హం. 'కౌన్సిల్ ఆన్ ఫారిన్ రిలేషన్స్' ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి పశ్చిమాసియాలో దాదాపు 40 వేలమంది సైనికులను అమెరికా మోహరించింది. ఈజిప్టు, ఇరాక్, జోర్డాన్, ఖతార్, సిరియా, సౌదీ అరేబియా తదితర దేశాల్లోని దాదాపు 19 ప్రాంతాల్లో వాషింగ్టన్ సైనిక స్థావరాలు ఉన్నట్లు సమాచారం. వీటిలో ఖతార్‌లోని అల్ ఉదీద్ ఎయిర్ బేస్ అతిపెద్దది. ఇక్కడ దాదాపు 10 వేలమంది సైనికులు ఉన్నారు. ఈ స్థావరంలో గత రెండు వారాల నుంచి దాదాపు 40 మిలిటరీ విమానాలు అదృశ్యమైన శాటిలైట్ చిత్రాలు ఇటీవల బయటకు వచ్చాయి. ఇరాన్ దాడుల నుంచి తమ ఆస్తులను రక్షించుకోవడం కోసమే అమెరికా వాటిని తరలించి ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.



# ఉజ్జయిని మహంకాళి బోనాలకు ఆహ్వానం

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల ఆహ్వానం అందింది. ఆషాడంలో ఉజ్జయిని మహాకాళి బోనాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నెల 25 నుంచి ఆషాడంతో బోనాల సందడి నెలకొననుంది. అయితే తొలి ఆదివారం గోల్కొండ బోనాలతో సందడి నెలకొంటుంది. తరవాత ఉజ్జయిని మహాకాళి బోనాలు, తరవాత లాల్‌దర్వాజ బోనాలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఉజ్జయిన మహంకాళి బోనాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సిఎం రేవంత్ రెడ్డికి అందచేశారు.

# రాష్ట్ర ప్రజలకు మరో శుభవార్త

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**




తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మరో శుభవార్త తెలిపింది. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇటీవల రైతు భరోసా నిధులు విడుదల చేసి కేవలం ఆరు రోజుల్లోనే రికార్డు స్థాయిలో రూ. రూ. 7,700 కోట్లు పంపిణీ చేసినట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామాల్లో సుపరిపాలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ ను విశ్వనగరంగా మార్చేందుకు రేవంత్ సర్కార్ కృషి చేస్తోంది. ఇప్పటికే ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ప్రపంచాన్ని తలదన్నేలా నిర్మాణాలను చేపడుతోంది. అలాగే తెలంగాణలోని పల్లెల్లోనూ అలాంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ముందడుగు వేసింది. ఇకపై ప్రతి మండలానికి రెండు గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది.

ఓ వైపు విశ్వ నగరం హైదరాబాద్ ను అన్ని వైపులా అభివృద్ధి చేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. మెట్రో రెండో దశ, ఆర్ఆర్ఆర్ నిర్మాణాలు, హైడ్రా.. తదితర నిర్ణయాలతో హైదరాబాద్ ను ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దేందుకు రేవంత్ సర్కార్ కృషి చేస్తోంది. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాలనూ అదేవిధంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు త్వరలో రాష్ట్రంలోని ప్రతి మండలంలో రెండు గ్రామ పంచాయతీ భవనాలు, రెండు అంగన్వాడీ కేంద్రాల నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. మంత్రి సీతక్క దగ్గరుండి ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈ ఏడాదే రాష్ట్రంలో 1148 అంగన్‌వాడీ భవనాలు,1144 గ్రామ పంచాయతీ భవనాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఈ మేరకు పనులు వేగంగా సాగుతున్నాయి. ఇక ఈ ఏడాది రాష్ట్రంలో కొత్తగా 1148 అంగన్వాడీ భవనాలను నిర్మించనుంది ప్రభుత్వం. అయితే ఈ నిర్మాణానికి ఇప్పటికే 813 స్థలాలను అధికారులు గుర్తించారు. మిగిలిన చోట్ల స్థలాల గుర్తింపు పెండింగ్ లో ఉంది. ఇక ఇదే ఏడాది రాష్ట్రంలో 1144 గ్రామ పంచాయతీ భవనాలను పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ఇప్పటికే 549 గ్రామాల్లో స్థలాలను అధికారులు గుర్తించారు. మరో 84 చోట్ల భూసేకరణ జరుగుతోందని.. త్వరలోనే ఈ ప్రక్రియ పూర్తవుతుందని సమాచారం.

# రాష్ట్ర వ్యాప్తంగా విజయోత్సవ సభలు

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి గత కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్‌కి అందివ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పీసీ ఘోష్ కమిషన్‌కు మినిట్స్‌తో కూడిన పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. మంగళవారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 9 లక్షల ఫిర్యాదులను స్పెషల్ డ్రైవ్ ద్వారా క్లియర్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కాగా, తొలిసారి మంత్రివర్గ సమావేశానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. అంతకుముందు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉజ్జయినీ మహంకాళి బోనాల ఉత్సవాల ఆహ్వాన పత్రికని మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉజ్జయినీ మహంకాళి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించారు. జూలై 13వ తేదీన సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాలు జరుగనున్నాయి.

# 77 వేల రేషన్ కార్డులు రద్దు!

మొదటి పేజీ తరువాయి



కూడా రేషన్ తీసుకోని 76,842 రేషన్ కార్డులు ఉన్నట్లు తేలింది. దీంతో ఈ మొత్తం కార్డులను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ సర్కారు నిర్ణయించింది. ఈ వివరాలను పౌరసరఫరాల శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు పంపించడంతో పాటు.. కొద్ది రోజుల్లోనే వారిని రేషన్ లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించనున్నట్లు తెలిపింది. కలెక్టర్ల నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా 76,842 రేషన్ కార్డుల్లో ఉన్నా అనర్హులను గుర్తించి త్వరలోనే వారి కార్డులను రద్దు చేయనున్నట్లు పౌరసరఫరాల శాఖ తెలిపింది. కనీసం 6 నెలలుగా రేషన్ తీసుకోని వారి జాబితాను కేంద్ర సర్కారు ఇటీవలే రాష్ట్రానికి పంపింది. ఈ క్రమంలోనే పౌరసరఫరాల శాఖ ఆ జాబితాను అన్ని జిల్లాల కలెక్టర్లకు పంపించి క్షేత్రస్థాయిలో విచారణ చేయించింది. ఈ విచారణలో 76,842 రేషన్ కార్డులను అనర్హమైనవిగా తేల్చారు. కొందరు లబ్ధికారులు మరణించినా వివరాలు అప్డేట్ కాలేదు. మరికొద్ది మంది ఆధారాలు వివరాలు తప్పుగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. మరికొందరు ఈ-కేవైసీ పూర్తి చేయలేదు. త్వరలోనే అనర్హుల రేషన్ కార్డులు తొలగిపోనున్నట్లు తెలిసింది. రద్దయ్యే రేషన్ కార్డులవు అధికంగా హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, మేడ్చల్ జిల్లాల్లో ఉన్నారని కేంద్ర సర్కారు పంపిన జాబితా ఆధారంగా తెలిసింది. రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 91.83 లక్షలకు చేరింది. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా 2 లక్షల రేషన్ కార్డులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# స్థానిక సంస్థల ఎన్నికలపై తీర్పు రిజర్వ్

మొదటి పేజీ తరువాయి

రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే ఇంకా పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలనే నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటీషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన విషయం తెలిసిందే.



# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలపై ఫోకస్

### జిల్లాల పర్యటనకు మీనాక్షి నటరాజన్ నిర్ణయం

### గాంధీభవన్ భేటీలో పలు అంశాలపై సమీక్ష

**హైదరాబాద్:** ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మరోసారి జిల్లాల పర్యటనకు సిద్ధమయ్యారు. త్వరలోనే 10 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం నియోజికవర్గ నేతలతో మాట్లాడిన మీనాక్షి నటరాజన్ కీలక ఆదేశాలు జారీ చేశారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం జై సంవిధాన్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉందని అన్నారు. గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు చర్చించారు. పిసిసి చీఫ్ మహేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో భేటీ జరిగింది. సీనియర్, జూనియర్ తేడా లేకుండా సమన్వయంతో కలిసి పనిచేయాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్. త్వరలోనే ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్న మీనాక్షి నటరాజన్.. ఒక్కో గ్రామంలో నియోజకవర్గ నేతలు రాత్రి బస చేసి పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించారు. నామినేటెడ్ పోస్టులు రాని వారికి చోటు కల్పిస్తామని మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని, దాని ఆధారంగానే ఇటు పార్టీలో అటు ప్రభుత్వంలో పదవుల పంపిణీ జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్?చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. పార్టీలో సీనియారిటీతో పాటు సిన్సియారిటీని ప్రాతిపదికగా తీసుకొని పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం పీసీసీ అబ్జర్వర్లు, అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ జూమ్ మీటింగ్‌లో మాట్లాడారు. నియోజకవర్గాల వారీగా పీసీసీ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా, మండల అధ్యక్షులను ఏ ప్రాతిపదికన నియమించాలి? ఎవరిని నియమించాలి? అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



ఫోన్ టాపింగ్ కేసు రోజుకో కొత్త కీలక మలుపు తిరుగుతోంది. తాజాగా ఈ కేసులో మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జిఏడి ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావులను విచారణకు పిలిచి స్టేట్మెంట్లను నమోదు చేసింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రభాకర్ రావు నేతృత్వంలోని ఎస్ఐబి విభాగం సుమారు 618 ఫోన్ నెంబర్లను ఫోన్ టాపింగ్ చేయడం కోసం రివ్యూ కమిటీకి సమర్పించింది. అప్పట్లో రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న శాంతి కుమారి (డిఒటి)కి ఆ లిస్టును పంపి టెలికం అనుమతులు తీసుకున్నట్టు సిట్ దర్యాప్తులో తేలింది. ఈ క్రమంలోనే సిట్ అధికారులు శాంతికుమారి, రఘునందన్ రావులను స్వయంగా విచారించి స్టేట్మెంట్ ను రికార్డ్ చేశారు. ఇప్పటికే ఈ కేసులో అప్పటి హెూంశాఖ కార్యదర్శి ప్రస్తుత డిజిపి జితేందర్ మరియు ఇంటిలిజెన్స్ చీఫ్ అనిల్ కుమార్ లకు ప్రశ్నలతో కూడిన నోటీసులు జారీ చేశారు. సిట్ అధికారులు కేసును మరింత లోతుగా విచారణ జరుపుతున్నారు. ఇక తాజాగా మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జి ఏ డి ప్రిన్సిపల్ సెక్రెటరీ (పొలిటికల్) రఘునందన్ రావుల స్టేట్మెంట్లు రికార్డు చేయడంతో వీరిద్దరూ సిట్ అధికారుల ముందు ఏం చెప్పారు అన్నది ప్రస్తుతం ఉత్కంఠను రేకెత్తిస్తుంది. అయితే శాంతి కుమారి ఎస్ఐబి రివ్యూ కమిటీ ప్యానెల్ ను తప్పుదోవ పట్టించిందని వాంగ్మూలం ఇచ్చినట్టు తెలుస్తుంది.

ఇదిలా ఉంటే ఈ కేసులో ఎన్నికల సమయంలో కామారెడ్డిలో రేవంత్ రెడ్డి పోటీలో ఉన్న సమయంలో ఫోన్ టాపింగ్ జరిగినట్టు సిట్ బృందం గుర్తించింది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు, ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, వరంగల్ కాంగ్రెస్ నేత సుధీర్ రెడ్డి తదితరుల ఫోన్లు టాప్ అయినట్టు గుర్తించారు. దీంతో కాంగ్రెస్ నేత హరి వర్ధన్ రెడ్డి, వరంగల్ కాంగ్రెస్ నేత బిల్లా సుధీర్ రెడ్డి సిట్ విచారణకు హాజరయ్యారు. త్వరలో బిజెపి నేత ప్రేమేందర్ రెడ్డి విచారణకు హాజరుకానున్నారు. అలానే ఈటల రాజేందర్ సాక్షిగా సిట్ విచారణకు హాజరు కానున్నారు. ఇక ఫోన్ టాపింగ్ కేసులో ఎవరైతే బాధితులు ఉన్నారో ఆ బాధితులను విచారిస్తున్నటువంటి సిట్ వారిస్తున్న వివరాలతో నిందితులను ప్రశ్నిస్తోంది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం
24.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలి

**విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ**

**ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని కళ్ళు విక్రమ్ రెడ్డి అన్నారు. అమన్గళ్ళు మండలంలోని చెన్నంపల్లి గ్రామపంచాయతీలో కళ్ళు విక్రమ్ రెడ్డి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా తన సొంత నిధులతో విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులు, పెన్నులు ,పెన్సిల్ వంటి విద్యార్థులకు అవసరయ్యే సామాగ్రినీ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ , పంచాయతీ కార్యదర్శి పవన్ రెడ్డి, ఉపాధ్యాయురాలు విజయ , అంగన్వాడి టీచర్ రాములమ్మ, గ్రామస్థులు గడుసు మహేష్ , కొండల్ రెడ్డి, అల్వాల్ రెడ్డి ,తెల్గమల్ల వెంకటస్వామి, యాదయ్య ,గండికోట, నరేష్, పాల్గొన్నారు




# లక్ష మొక్కల లక్ష్యం శ్యామ్ ప్రసాద్ ప్రసాద్ ముఖర్జీకి సమర్పణం

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ పిలుపుమేరకు శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా ఒకే రోజు లక్ష మొక్కలు నాటే కార్యక్రమానికి బీజేపీ నేతలు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో భాగంగా యాచారం మండలంలోని సింగారం గ్రామంలో 34,35 బిజెపి బూత్ అధ్యక్షులడు శివారెడ్డి, మాధవ చారి, ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కడారి జంగయ్య యాదవ్, బొల్లు జగదీష్, నందు, శ్రీకాంత్, సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ

**అడ్డగూడూరు, విశాలభారతి:** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ పోస్టర్లను మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. మండల పరిధిలోని చౌళ్ల రామారం గ్రామంలో 25 /06 /2025 బుధవారం రోజున అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విగ్రహ ఆవిష్కర్త పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ వాదులు,సబండ వర్గాలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాకీ సుధీర్, గజ్జెల్లి రవి,మందుల కిరణ్, తలపాక మహేష్, కందుల ప్రశాంత్, బోడ యాదగిరి, కడియం సంజీవ, బాలెంల బాబురావు, సోమయ్య వీరయ్య, రాములు, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.



# కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్, విశాలభారతి:** తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.సోమవారం కాప్రా డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించారు.ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాప్రా డివిజన్ లో మంజూరు చేయించిన పనులను పరిశీలించడానికి మరియు కాలనీల సమస్యలు తెలుసుకోవడానికి సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు.అశోక్ ఎంక్లేవ్ పార్క్ షిరిడి నగర్ సిసి రోడ్స్ సాయి ఎంక్లేవ్ (యూ జి డి) – గౌరీనాథ్ పురం (యూ జి డి) ఎన్ఆర్ఐ కాలనీ సీసీ రోడ్స మల్లికార్జున్ నగర్ సిసి రోడ్స్ శ్రీ సాయి శివ నగర్ (ఆర్టీసీ కాలనీ ) వినాయక నగర్ ఫేస్ 3 లో పర్యటించారు.ఈ కార్యక్రమంలో అధికారులు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ వినియోగిస్తే రూ. 20వేల జరిమానా



**రాజేంద్రనగర్, విశాలభారతి:** ప్లాస్టిక్ వినియోగించిన పలువురికి నార్సింగి మున్సిపల్ సిబ్బంది జరిమానా విధించారు. వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ భాగంలో గండిపేట్ లో ప్లాస్టిక్, ట్రేడ్ లైసెన్స్ విషయంలో మున్సిపల్ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 150 కేజీల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు. ట్రేడ్ లైసెన్స్ లేనివారికి, ప్లాస్టిక్ వాడుతున్న వారికి 20 వేల జరిమానా విధించారు. ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా తన ఇష్టం ఉన్నప్పుడు తీసుకుంటాను.. మీరు ఎవరు నాకు చెప్పడానికి అని మున్సిపల్ అధికారులతో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తి షాపును సీజ్ చేశారు. తనిఖీల్లో శానిటేషన్ ఇన్స్పెక్టర్, వార్డు ఆఫీసర్లు, వార్డు జవాన్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ రఘునందన్‌కు బెదిరింపు కాల్..!

**మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు బెదిరింపు కాల్ వచ్చింది**

**పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు**

**మావోయిస్టుల పేరుతో ఫోన్ చేసి చంపేస్తామంటూ హెచ్చరిక**

**మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టుగా అగంతకుడు ఫోన్**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు బెదిరింపు కాల్ వచ్చింది. మావోయిస్టుల పేరుతో ఫోన్ చేసి ఈ సాయంత్రం లోగా చంపేస్తామంటూ హెచ్చరించారు. తాము మధ్యప్రదేశ్ కు చెందిన మావోయిస్టుగా అగంతకుడు ఫోన్ కాల్ లో బెదిరించాడు. రఘునందన్ పీఏ తో మాట్లాడిన అంగతకుడు ఈ సాయంత్రం లోగా చంపేస్తామంటూ హెచ్చరించాడు. వెంటనే దీని పైన రఘునందన్ పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసారు.మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలో ఓ ప్రైవేటు పాఠశాల కార్యక్రమానికి రఘునందన్రావు హాజరైన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కాగా ఈ ఫోన్‌కాల్‌ను రఘునందన్రావు పీఏ(పర్సనల్అసిస్టెంట్) లిఫ్ట్ చేశారు. తనకు వచ్చిన బెదిరింపు కాల్‌పై రాష్ట్ర డీజీపీ, మెదక్ జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులకు రఘునందన్ ఫిర్యాదు చేశారు. ఈ ఘటనతో ఒక్కసారిగా స్థానికంగా కలకలం రేపింది. రఘునందన్ రావు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ విషయంపై బీజేపీ అగ్రనేతలు ఎంపీ రఘునందన్‌రావుకి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసు కుంటున్నారు. కాల్ నెంబర్ ఆధారంగా విచారణ చేస్తున్నారు. ఎక్కడ నుంచి ఈ కాల్ వచ్చింది అనేది ఆరా తీస్తున్నారు. 2024 ఎన్నికల్లో మెదక్ నుంచి బీజేపీ ఎంపీగా గెలిచిన రఘునందన్ రావు పార్టీలో క్రియాశీలకం గా మారారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ లక్ష్యంగా పార్టీ వాయిస్ బలంగా వినిపిస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. మూడు పార్టీలకు ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయంగా కీలకమైన ప్రాంతం. ఇదే ప్రాంతం నుంచి బీజేపీ నాయకుడిగా రఘునందన్ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. కాగా, ఇప్పుడు వచ్చిన బెదిరింపు కాల్ తో వెంటనే పోలీసులు సమాచారం ఇచ్చారు. ఈ కాల్ పైన వెంటనే స్పందించిన పోలీసులు విచారణ ప్రారంభించారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు





**అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది**

**మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్**

**ఘట్కేసర్, విశాలభారతి:** ఘట్కేసర్ మున్సిపల్, పట్టణంలో విలీనం అయినా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకి ప్రొసీడింగ్స్ ఇవ్వడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ విచ్చేసి ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,కమిషనర్ చంద్రశేఖర్ తో,పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి 75 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకి ప్రొసీడింగ్స్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలు యాదవ్ ,మర్కెట్ కమిటీ డైరెక్టర్ మచేందర్ రెడ్డి ,కీసర గుట్ట ఆలయ ధర్మకర్త అమర్ ,మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్ ,మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ గారు,ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ,సహకార బ్యాంకు డైరెక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి ,మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి ,ఉపాధ్యక్షుడు నాగరాజు గారు,సీనియర్ నాయకులు మాధవ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ్ రెడ్డి ,%౦ఎ% సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ ,నాయకులు కందుల కుమార్ ,ఆంజనేయులు పంతులు , కాయుమ్ ,మార్పలీ గూడా అశోక్ ,మాదారం మధు అంకుశపూర్ శంకర్ ,సత్తి రెడ్డి ,శ్రీనివాస్ ,సురేష్ ప్రశాంత్ ,మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను తీసుకున్న లబ్ధిదారులు (మహిళలు) ఆనందం వ్యక్తం చేశారు.

# ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల మరియు మున్సిపల్ శాఖ అధ్యక్షులు కైరంకొండ అశోక్,కడారి కల్పన ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమాన్ని రూర్బన్ మిషన్ ద్వారా నిర్మించిన టౌన్ హాల్లో తన చిత్రపటానికి పూలమాలవేసి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 1901 విలయిన జన్మించి స్వాతంత్ర అనంతరం జమ్ము కాశ్మీర్ కు 370 ఆర్టికల్ ప్రత్యేక హోదాను రద్దు చేసి భారతదేశంలో ఏం చేయాలని నాటి ప్రధాని నెహ్రూ మంత్రివర్గంలో ఉండి కాశ్మీర్ పర్యటన చేసిన సందర్భంగా అరెస్టు చేసి కాశ్మీర్ జైల్లో పెట్టారు. నాటి కాశ్మీర్ ప్రభుత్వం జైల్లో చిత్రహింసలు చేసి 1953 జూన్ 23న జైల్లో చంపేశారు. ప్రముఖ న్యాయవాది సామాజికవేత్త రాజకీయ ప్రజ్ఞాశాలి దేశం కోసం పరితపించిన శ్యాంప్రసాద్ కోరికను నరేంద్ర మోడీ ఆర్టికల్ 370 ను రద్దు చేశారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ ద్వారా గత మూడు సంవత్సరాల క్రితం 15 కోట్లు కేంద్ర విడుదల చేయగా ఒక కోటి రూపాయలతో చౌటుప్పల్ పట్టణంలో టౌన్ హాల్ నిర్మించి నేటికీ ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. అందుచేత అతని బలిదాని దివాస్ ను ఇక్కడ నిర్వహించి త్వరలో ప్రారంభించి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,కట్ట కృష్ణ చినుకాని మల్లేశం,కడారి ఐలయ్య,పగిళ్ల లింగారెడ్డి,తోకల మహేందర్రెడ్డి,మల్లిగే వెంకటేశం, పబ్బు వంశీ, కడవేరు పాండు,గుండెబోయిన వేణు,ఉప్మాగుల నాగరాజు, గుండెపల్లి వెంకట్ రెడ్డి,ఓరుగంటి భాను,వంగాలా రమాకాంత్,బద్దం రవీందర్ పబ్బు, కుమార్,మందుల బీరప్ప తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ భూతాన్ని తరిమి కొట్టండి

**ఎస్సై సి హెచ్. వెంకటేశ్వర్లు**

**తిరుమలగిరి, విశాలభారతి:** మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా సోమవారం తిరుమలగిరి చౌరస్తా లో ప్రజలకు డ్రగ్స్ నివారణపై తిరుమలగిరి పోలీసు సిబ్బంది,పోలీసు కళాబృందం తో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన పిల్లలు మన యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా చూడాలని ఎవరైనా ఇలాంటి వాటికి అలవాటు పడితే తక్షణం పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. మన గ్రామాలను డ్రగ్స్ రహిత గంజాయి రహిత గ్రామాలుగా మార్చుకోవాలని కోరారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల యువశక్తి నిర్వీర్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ నికోలస్, కానిస్టేబుల్స్ నరేష్ నాయక్, శివ కృష్ణా రెడ్డి , కలబంద ఇన్చార్జ్ ఎల్లయ్య, సభ్యులు గోపయ్య కృష్ణ నాగార్జున ఈశ్వర చారి గురులింగం పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం
24.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## పారిశుద్ధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించాలి
### కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** హయత్ నగర్ డివిజన్లోని కమలా నగర్, ద్వారకమై కాలనీలో పారిశుద్ధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని, కాలనీ వాసులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదు చేయడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ద్వారకమై నగర్ లో పారిశుద్ధ్యపై కాలనీవాసులతో సమావేశమై పారిశుద్ధ్య కార్మికుల విద్యుత్ సక్రమంగా నిర్వహించాలని , విధుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యత వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ద్వారకమైనగర్ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు సురేందర్ , సుభద్ర నగర్ అధ్యక్షులు లక్ష్మణ స్వామి , కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ప్రవీణ్, బీజేపీ నాయకులు సురేష్ , శానిటేషన్ సూపర్వైజర్లు రాజకుమార్, శ్రవణ్తో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నాన్ సంస్థలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్, విశాలభారతి:**

విఘ్నాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్, హార్ట్ఫుల్నెస్ ఇన్స్టిట్యూట్,, బ్రహ్మకుమారీస్ సంస్థల సహకారంతో జూన్ 23, 2026న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. లవు రత్తయ్య హాజరై ముఖ్య ప్రసంగం అందించారు. అతిథి ప్రత్యేకంగా డా. సాయి రామ్ రెడ్డి పాళిచెర్ల, హార్ట్ఫుల్నెస్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్, డా. బి. కె. సునీతా దీదీ, సైలెంట్ రిట్రీట్ సెంటర్ డైరెక్టర్ తమ అమూల్యమైన సందేశాలను అందించారు. విఘ్నాన్ సంస్థల చైర్పర్సన్ శ్రీ. ఎల్. రాణి రుద్రమదేవి, సీఈవో బి. శ్రవణ్ , ప్రిన్సిపాల్ డా. జి. అప్పారావు నాయుడు ఈ కార్యక్రమానికి హాజరై వేదికను మరింత ఘనత కలిపారు. ఈ ఉత్సవంలో 5000కి పైగా విద్యార్థులు వివిధ విద్యాసంస్థల నుండి హాజరై యోగా చేసిన దృశ్యం ఆకట్టుకుంది. యోగా ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతతను సాధించవచ్చని నిపుణులు వివరించారు.



## డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్

**సికింద్రాబాద్, విశాలభారతి:**

డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా సీతాఫల్మండి డివిజన్లోని శక్తి కేంద్రాలు బూత్ నెంబర్లో 146,149,150,152 ప్రముఖులతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాజపా సికింద్రాబాద్ కన్వీనర్ కందాడి నాగేశ్వర్ రెడ్డి, ప్రభుగుప్త పర్యావరణ పరిరక్షణ అభియాన్ జిల్లా కన్వీనర్ పర్యావరణ పరిరక్షణా అభియాన్ కన్వీనర్ సికింద్రాబాద్ ఏం పోచయ్య యాదవ్, పర్యావరణ పరిరక్షణ సికింద్రాబాద్ కో కన్వీనర్ టి వినయ్ కుమార్ గుప్తా, సీతాఫల్మండి డివిజన్ పర్యావరణ పరిరక్షణ కన్వీనర్ ఏం మహేష్ యాదవ్, దైవప్రసాద్, సీనియర్ నాయకులు శ్యామ్, సతీష్ రాజ్ , కృష్ణ ,నరసింహ, శ్రావణ్, రాజు, సాయినాథ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్ రెడ్డి

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మెరకు నాగోల్ డివిజన్ లో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్ తో కలసి పాల్గొన్న హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి, మొక్కలు నాటారు, అదేవిధంగా వారు మాట్లాడుతూ డాక్టర్ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ భారతదేశంలో హిందూ జాతీయ వాదాన్ని బలంగా నినాదించిన నాయకులని అఖండ భారత దేశం సంకల్పంతో ఉద్యమాలు చేసిన బలమైన నాయకులు,సామాజిక కార్యకర్తగా, న్యాయవాదిగా,రాజకీయ నాయకుడిగా అనేక ఒడిదుడుకులను, ఒత్తిళ్లన్ను తట్టుకొని సమాజం కోసం ప్రాణత్యాగం చేసిన మహా నాయకుడు అని కొనియాడారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు రంగారెడ్డి , అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి, నాగోల్ డివిజన్ చింతల అరుణాసురేందర్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ

**పెద్ద అంబర్ పేట్ విశాలభారతి:**

సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించినట్లు రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పంది పెంటయ్య తెలిపారు.

# యాదవులకు మంత్రి పదవి ఇవ్వండి

### జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్

**చౌటుప్పల్, విశాలభారతి:**



తెలంగాణ రాష్ట్రంలో40 లక్షల మంది ఉన్న యాదవ కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ పిలుపుమేరకు గొల్ల కురుమలకు మంత్రి పదవితో పాటు 3 ఎమ్మెల్సీలు 6 కార్పొరేషన్ పదవులు కేటాయించాలని,పీసీసీలో సమూచితస్థానం కల్పించాలని తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయమైన గాంధీభవన్ ముందు శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. యాదవ గొల్ల కురుమలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని నామినేటెడ్ పదవులలో గొల్ల కురుమలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొర్రెలు, మేకలకు వైద్య సదుపాయం, బీమా సదుపాయం కల్పించాలని కోరారు.తమ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇచ్చేంతవరకు ఈ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. నా యొక్క పిలుపుమేరకు చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి యాదవ కుల బాంధవులు ఈ నిరసన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ యొక్క నిరసన కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండలం నుండి వెళ్లిన యాదవులు యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మార్గం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర సాని సతీష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు గజ్జి పాండు యాదవ్, ఎర్రగోని మల్లేష్ యాదవ్, జాల అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి



**దేవరుప్పుల, విశాలభారతి:**

మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన మందుగులోజు వినయ్ కుమార్ తండ్రి పరమాత్మ చారి జూన్ 8వ తారీకు ఆదివారం రోజున ప్రతిరోజు వృత్తి రీత్యా సింగరాజుపల్లి నుండి జనగాం వెళుతుండగా, ఎదురుగా వచ్చిన డీసీఎం వనపర్తి వడిచర్ల మధ్య ఢీకొట్టడం వలన అక్కడికక్కడే మరణించగా, ఈ విషయం తెలిసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ రోజు వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, మాజీ సర్పంచ్ కొమ్ము రాములు, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మేకపోతుల నరసింహ, మాజీ ఉపసర్పంచ్ కొండ చిన్న బుచ్చిరెడ్డి, వడ్లకొండ పద్మయ్య, కత్తుల సోమిరెడ్డి, అన్నారపు యాదగిరి, మేకపోతుల రవి, మహమ్మద్ పాషా, జోగు సత్తయ్య, కొమ్ము నాగయ్య, దూలం కనకయ్య, మరియు యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
### డిసిహెచ్ఓ రవిబాబు
### ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆర్ఎంవోగా మార్తి సాయి మోహన్ యాదవ్ నియామకం

**మణుగూరు, విశాలభారతి:**

సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డి సి హెచ్ వో రవి బాబు సూచించారు. సోమవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి , సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ సాయి మోహన్ యాదవ్ ను అర్.ఏం.ఓ గా నియమిస్తూ డిసిహెచ్ఓ రవిబాబు నియామక పత్రాన్ని అందజేశారు. అర్ ఎం ఓగా నియామకం అయన డాక్టర్ మార్తి సాయి మోహన్ యాదవ్ ను ,వైద్యులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సునీల్ ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా బిజెపి నేతలు ఆయన చిత్రపటానికి అత్తాపూర్ చౌరస్తాలో పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. అన్ని పోలింగ్ బూత్ లలో చెట్లు నాటారు. ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలను కొనియాడారు. అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాశ్మీర్ భరత్ లో భాగం అయిందంటే అది శ్యాంప్రసాద్ త్యాగమే అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా సెక్రెటరి కొమురయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాడెం సుధాకర్, జిల్లా అధికార ప్రతినిధి, రాచూరి రాజశేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయ్ కుమార్ నల్లింగ్ రమేష్, జయనంద్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాల వికాస సేవా ఆధ్వర్యంలో వితంతువుల దినోత్సవం

**తొర్రూరు, విశాలభారతి:**

బాల వికాస సేవా సంస్థఆధ్వర్యంలో అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా వెలికట్టే గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బాలవికాస మెయిన్ కోఆర్డినేటర్ మద్దెల రమ మాట్లాడుతూ.. సమాజంలో వితంతువుల పట్ల చిన్నచూపు చూడకుండా తోటి మహిళలతో సమానంగా చూడాలని సమాన గౌరవం ఇవ్వాలని వారిని అన్ని శుభకార్యాలలో పాల్గొనేలా చూడాలని అదేవిధంగా బొట్టు పూలు గాజులు చిన్నప్పుడే అమ్మానాన్న నుండి వారికి వచ్చాయని వాటిని పెట్టుకునే హక్కు వారికి ఉందని అన్నారు. వారిని సమానంగా చూడాలని అన్నారు.ఈ సందర్భంగా వెళికట్టే గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ కనుకుంట్ల కుమారస్వామి మాట్లాడుతూ.. సమాజంలో వితంతువుల పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా మహిళలతో సమానంగా గౌరవిస్తామని వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని మా తోబుటుల భావించి వారికి భరోసా అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వితంతువులు సమాజంలో వారు ఎదుర్కొన్నటువంటి ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను ఆవేదనను వ్యక్తం చేశారు బాలవికాశాలు చేరడం వల్ల తమ జీవితాలలో మార్పు వచ్చిందని అన్నారు గౌరవంగా బ్రతుకుతున్నామని అన్నారు ఇప్పుడిప్పుడే బంధువులలో కూడా మార్పు వస్తుందని శుభకార్యాలలో పిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్లు ఎంసీ శైలజ, కోఆర్డినేటర్లు శోభ,సరిత సభ్యులు ప్రమీల, ధనలక్ష్మి, అలివేలు, సుహాసిని, రేణుక, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

